కర్నూలు । నంద్యాల
వార్త
22 జూలై 2025 మంగళవారం పేజీలు 4

## అర్జీదారుల సమస్యలను.. నాణ్యతతో పరిష్కరించండి

**: రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి**
**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జూలై, 21 ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపకుండా.. మెరుగైన రీతిలో నాణ్యతగా పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, అందుకు ఆర్డీఓలు,హశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాల న్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు1. రుద్రవరం మండలం, చిన్న కంబళూరు గ్రామం వాస్తవ్యులైన ఎన్.సుధాకర్ వికలాంగుడు సర్వే నంబర్ 270/2 విస్తీర్ణంలో 3 ఎకరాల పొలమును



కొందరు నకిలీ పట్టాలతో ఆక్రమించారని సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. .ఇంకా ఈ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవితకు సోపానాలు.. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు..!

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, జూలై, 21 ప్రభాతవార్త ప్రతినిధి:**
పేద విద్యార్థుల భవితకు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు సోపానాలుగా నిలుస్తున్నాయని.. వసతి గృహం లోని బాలికలందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగ వయో వృద్ధులు, సచివాలయ, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి స్థానిక గిరినాథ్ సెంటర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం 1 2 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో గదులన్నీ శుభ్రంగా ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు బాలికలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా, వసతి గృహ నిర్వాహకుల పనితీరు తదితర అంశాలలో వసతి గృహంలోని బాలికలను, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లా డుతూ... రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమాన్ని అందిపుచ్చుకొని పేద విద్యార్థులు ముఖ్యంగా బాలికలందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పేదల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను అర్హులైన పేద వినియోగం సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకుంటూ వసతి గృహాల్లో ఉంటే ఎలాంటి ఖర్చులు లేకుండా నాణ్యమైన విద్య, భోజనంతో కూడిన సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు, హాస్టల్ వార్డెన్స్, వసతి గృహ నిర్వాహకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అసహనం.. గతంలోనూ.. కలెక్టర్ ఆగ్రహం తీరు మారని జిల్లా అధికారులు..!

జిల్లా అధికారుల పనితీరుతో కలెక్టర్ కు అసహనం పెరుగుతుంది.. సాధారణ కార్యక్రమాల విషయం పక్కనపెడితే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కూడా జిల్లా అధికారులు గైర్హాజరు అవుతున్నారు. ఇదే విషయంపై గతంలో కలెక్టర్ రంజిత్ బాషా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు మాత్రం కొన్ని రోజులు జిల్లా అధికారులు క్రమం తప్పకుండా పి జి ఆర్ ఎస్ కు హాజరయ్యారు. తర్వాత కలెక్టర్ అరుపులు మామూలే అన్నచందంగా... మళ్లీ గైర్హాజరవుతూ కిందిస్థాయి ఉద్యోగులను పిజిఆర్ఎస్ కు పంపిస్తున్నారు. తాజాగా ఆ విషయాన్ని మళ్లీ కలెక్టర్ గుర్తించారు.

## పిజిఆర్ఎస్‌కు.. అధికారుల గైర్హాజరు..!



**కర్నూలు, జూలై 21, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారు. అందులో కీలకమైనది జిల్లా కేంద్రంలో జరిగే పీజేఆర్ ఎస్ కార్యక్రమం. అందులో మండల స్థాయిలో జరగని పనులు, డివిజన్ స్థాయిలో పెండింగ్ పెట్టిన పనులు, అక్కడికి వస్తాయి. వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఫిర్యాదుకు సంబంధించిన ప్రభుత్వ విభాగం హెచ్ ఓ డి లకు రెఫర్ చేస్తారు. ఆ మేరకు ఆయా విభాగాల జిల్లా అధికారులు సదరు ఫిర్యాదు పై చర్యలు తీసుకొని ఫిర్యాదును పరిష్కరించాల్సి ఉంటుంది. అదే క్రమంలో ఫిర్యాదుల పరిష్కారం పై కూడా కలెక్టర్ పరిశీలన చేస్తూ ఎవరి దగ్గర ఎన్ని ఫిర్యాదులు పెండింగ్ ఉన్నాయని చెబుతూ వారిని ముందుకు నడిపిస్తుంటారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలు కలెక్టర్ అర్జీ తీసుకొని అర్జీని ప్రభుత్వ విభాగాధిపతికి ఇచ్చేందుకు ఫలానా హెచ్ ఓ డి అని పిలుస్తారు. అయితే అక్కడ హెచ్ ఓ డి లేకపోవడంతో ఫిర్యాదుదారుల ముందు కలెక్టర్ అధికారం తేలిపోతుంది. అదే క్రమంలో మరికొన్ని విభాగాల అధికారులను పిలువగా కిందిస్థాయి ఉద్యోగులు వచ్చారు. దీంతో కలెక్టర్ మీ హెచ్ ఓ డి ఎక్కడ మీరు ఎందుకు వచ్చారు అని అడిగారు. వేరువేరు కారణాలు చెప్పడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ... ఆబ్సెంట్ అయిన వారందరూ సాయంత్రం వచ్చి కలవాలని డిఆర్ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా గతంలో ఇలాంటి పరిస్థితి జరిగింది. అప్పుడు కూడా సేమ్ టు సేమ్. అధికారుల గైర్హాజరు.. కలెక్టర్ ఆగ్రహం... తర్వాత కలెక్టర్ ను కలిసి వివరణ ఇచ్చుకోవడం... తర్వాత కొన్ని రోజులు హెచ్ ఓ డి లు క్రమం తప్పకుండా హాజరు కావడం జరిగింది. ఇప్పుడు ఇది రెండవసారి. ఇలా కలెక్టర్ ఆదేశాలను.. ఆగ్రహాన్ని కూడా లెక్కచేయని జిల్లా అధికారుల పనితీరు ఏ విధంగా ఉంటుందో అంచనా వేయొచ్చని ప్రజలు బహిరంగంగా చర్చించుకున్నారు.

## ఢిల్లీ లో కంటే పదింతలు ఆంధ్రలో లిక్కర్ స్కాం.

**: తప్పుచేసి కప్పి పుచ్చుకోవడమేంటి.**
**ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.**
**ఆదోని జులై 21 ప్రభాతవార్త :**
ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాం కంటే ఆంధ్రలో పదింతలు ఎక్కువగా లిక్కర్సం జరిగిందని ఆ లిక్కర్ స్కాం ను కప్పిపుచ్చేందుకు తన సొంత సాక్షి పేపర్ ఛానల్ లో అసత్య ప్రచారాలు చేశారని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మద్యం పాలసీలో సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి ఎంతోమంది జీవితాలను కష్టాల్లో పడేసి నేడు ఎలాంటి తప్పు చేయలేదు అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్ ధర గత ప్రభుత్వంతో పోలిస్తే ఎందుకు అంత ఎక్కువ పెంచారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అలాగే లిక్కర్ మాఫియా ద్వారా సంపాదించిన సంపాదనను ఎక్కడికి ట్రాన్స్ఫర్ చేశారో కూడా ప్రజా క్షేత్రంలో బయట పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం ని మించిన అవినీతి జగన్ ప్రభుత్వంలో జరిందన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలి అన్నారు. నిజంగా ప్రభుత్వ లిక్కర్ కార్యకలాపాల్లో అవినీతి జరిగినందుకే ఈరోజు అరెస్టుల పర్వం కొనసాగుతోందని తప్పు చేసినందుకే 42 మంది పైన కేసులు ఫైల్ అయ్యాయని దానికి సంబంధించి 12 మందిని అరెస్టు చేయడం కూడా జరిగిందని ఈరోజు చేసిన తప్పును చేయలేదని చెప్పడానికి కోర్టులను సైతం తప్పు పట్టే పరిస్థితి జగన్ తీసుకు వస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని అన్నారు.



## కొద్దిపాటి వర్షంపడితేచాలు సచివాలయం చుట్టూ.. వర్షం నీరు..!

**పగిడ్యాల, జూలై 21, ప్రభాతవార్త**
చినుకు పడితే చాలు చిత్తడిఅవుతుంది.అయితే కొద్దిపాటి వర్షం పడితేచాలు సచివాలయం చుట్టూ వర్షంనీరు నిల్వ వుండటంతో తమ పనులనిమిత్తం వచ్చేప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అందుకు నిదర్శనం పగిడ్యాల గ్రామ సచివాలయం -1, తహశీల్దార్



కార్యాలయం, గ్రంథాలయం, మండల వ్యవసాయ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ప్రజలు తమ అవసారాల నిమిత్తం వచ్చేవారు. ద్విచక్రవాహనాలలో వచ్చేవారు వర్షం పడితే చాలు గ్రామ సచివాయం వద్ద వర్షం నీరు నిల్వవుండటంతో ఇబ్బందులకు గురతున్నారు. సచివాలయం, ఆదేవిధంగా గ్రంథాలయం ముందు బాగంలో పల్లంగా వుండటంతో కొద్దిపాటి వర్షం పడితేచాలు వర్షం నీరు నివ్వవుండటంతో ప్రజలు నానాయాతన పడుతున్నారు. కావున సోమవారం సంబంధితాధికారులు స్పందించి వర్షంనీరు నిల్వవుండకుండా ప్రజల సౌకార్యార్థం తగిన చర్యలు చేపట్టవలసిందిగా ప్రజలు కోరారు.

## అభివృద్ధి సంక్షేమానికే కూటమి ప్రభుత్వం పెద్దపీట..!

**– కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**



**కొత్తపల్లె, జూలై 21, ప్రభాతవార్తః**
అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతనే సాధ్యమని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోల్ల బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు అన్నారు. సోమవారం వారు మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మంత్రి డొల్ల వీరాంజనేయస్వామికి పుష్పాగుచ్చాలతో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి ముందుకు సాగుతుందని గత ఐదేళ్ళల్లో రాష్ట్రం వినాశనానికి గురయిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామిలను నేరవేరుస్తున్నామని అతి త్వరలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేసి ప్రజల్లో మరింత నమ్మకాన్ని కలిగించి నాలుగు సంవత ్సరాల్లో గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు ఇచ్చి రైతులను అదుకుంటామన్నారు. గత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమకు చేసింది ఏమిలేదన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలుచేస్తున్నామని అలాగే ఆగష్టు 15 మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. అని ్న ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందన్నారు. అనంతరం కొత్తపల్లెలో ఏర్పాటుచేసిన నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ రైతులకు సంక్షేమ అబివృద్ధి అందించేది కూటమి ప్రభుత్వం అన్నారు. మండలంలో ఫర్టిలైజర్ షాపుల్లో బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతన్నలకు ట్రాక్టర్లు, డ్రోన్ స్ప్రేయర్లను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానిక షేక్ బడేమల్కి రిజ్వాన ప్రవీన్‌కు రూ.2,53,406ల మోమిన్ మాబుసాహెబ్‌కు రూ.75,090ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర మంత్రి వీరాంజనేయస్వామి, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కుసుమలత, సర ్పంచ్ శోభ లత, మండల కన్వీనర్ నారపురెడ్డి, మండల కో అప్సన్ మెంబరు లింగస్వామి గౌడ్, వైసేసర్పంచ్ మన్సూర్ బాష, మండల మాజీ కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు, రఫీ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతు ప్రభుత్వమే..కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే బివి

**– తిమ్మారెడ్డి కుంటలు జలహారతి**
**నందవరం, జూలై 21,ప్రభాతవార్తః**
రాష్ట్రంలో రైతుల పక్షాన నిలబడే పార్టీ ఏదైనా ఉందంటే కూటమి ప్రభుత్వమేనని ఎమ్మిగనూరు ఎమె ్మల్యే బివి జయ నాగేశ్వర్‌రెడ్డి సోమవరం నియోజకవర్గ పరిధిలోని నందవరం మండలంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన త్రాగునీటి తిమ్మారెడ్డి కుంటలో జలహారతి చేపట్టారు. అనంతరం అధికారులతో గ్రామంలో తాగునీటి సమస్యలకు తావివ్వకుండా చూడాలని అధికారులకు అదేశించారు. నూతనంగా నిర్మించిన పి ఎస్ సి గోడౌన్‌ను ప్రారంభించారు. సహకార ప్రాథమిక సొసైటి కార్యాలయం నందు ధర్మాపురం గ్రామానికి చెందిన బీసీ నాయకుడు గాజుల గోపాల్ ప్రమాణస్వీకారం చేపట్టారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంటే టిడిపి అని టిడిపి అంటే అభివృద్ధి అన్నారు. గ్రామంలో తాగునీటి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఎన్టీఆర్ గృహ నిర్మాణాలే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రైతుల యూరియాపై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రైతులకు కావాల్సిన యూరియా కంటే అదనంగా అందజేశారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు తప్పుడు అరోపణలను ప్రజలు నమ్మరని ఆయన ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించామని దీనిని జీర్ణిఇంచుకోలేక కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చిందులు వేస్తుందన్నారు. వడ్డే మురళి కుమారుడు గుండె జబ్బుకు టిడిపి తరుపున ఆర్థికసాయం అందించి బాబు ఆరోగ్యం గురించి స్వగృహానికి వెళ్లి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో



మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, మండల పరిషత్ అధికారి పుల్లయ్య, ఆర్‌డబ్ల్యుఎస్, రెవిన్యూ, గ్రామీణ ఉపాధి హామి వెలుగు సిబ్బంది ఎస్ కేశవ, హెడ్‌కానిస్టేబుల్ కొండారెడ్డి, కానిస్టేబుల్ నరేంద్ర, టిడిపి నాయకులు, మండల అద్యక్షులు కాశీం వలి, మండల మాజీ అధ్యక్షులు చిన్నరాముడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాధవరావు దేశాయ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్, పుష్పావతి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరన్న గౌడ్, భార్గవరెడ్డి, కొండారెడ్డి, బోయ వీరేష్, మల్లిఖార్జున గౌడ్, మస్తాన్, వీభూతి మల్లప్ప, వడ్డే గోపాల్, భీమ శేఖర్, మాచాపురం నడిపి పీర్ సాబ్, పెద్దవలి, పూలచింత బండె గురుస్వామి, నాగలదిన్నె జబ్బార్, సుధీర్‌కుమార్, కిశోర్, రవికుమార్ గౌడ్, రాయచోటి రామకృష్ణారెడ్డి, చిన్నకొత్తిలి సత్యనారాయణ రెడ్డి, పెద్ద కొత్తిలి గొల్ల శ్రీరాముడు, జోహరాపురం, పెద్ద తిప్పారెడ్డి, గజేంధర్‌రెడ్డి, కైరవాడి వీరారెడి ్డ, కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏది మంచిదో.. ఏది కల్తీయో.. అయోమయం..!



ప్రజల అవసరాలను దృష్టిలో .. ఉంచుకొని ఎందులోనూ కల్తీ చేసేందుకు వెనుకాడడం లేదు.. డిమాండ్కు తగ్గ సప్లై లేకపోవడంతో అన్నింట కల్తీనే చోటు చేసుకుంటుంది. ప్రధానంగా వంట నూనెల్లో కల్తీ మయమవుతుంది. వంట నూనెలు లేకుండ వంటలు చేయటం మనం ఊహించలేం.. ఆహార వంటకాల్లో మంచి నూనె వాడితే మహారోగ్యం. కల్తీ అయితే ఆరోగ్యానికి హానికరం. నూనెలు వాడకుండ వంటలు చేయటం ఆసాధ్యం. పూర్వం మన పూర్వీకులు గానుగలు ఆడించి స్వచ్ఛమైన నూనెలు విక్రయించేవారు కల్తీ చేయడానికి జంకేవారు. వాటి జోలికి వెళ్ళేవారు కాదు. ప్రస్తుతం ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అని చెప్పాలి..

**● వంట నూనెల్లో అంతులేని.. కల్తీ మయం**

**కర్నూలు, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి;**
ప్రధానంగా వంట నూనెల్లో కల్తీ మయమవుతుంది. వంట నూనెలు లేకుండ వంటలు చేయటం మనం ఊహించలేం. ఏ వంటకానికైన నూనెలు అవసరం ఒక ప్లేయిన్ రైస్ (తెల్ల అన్నం) చేయటానికి మాత్రం నూనె ఉపయోగించేపని ఉండదు . అదే కలర్ రైస్, చిత్రాన్నం,భాగర రైస్ , ఇలా ఏ రకం కలర్ రైస్ చేయాలన్న నూనె కావాల్సిందే . గుమగుమలాడేందుకు తిరగవాత పెట్టాల్సిందే. అది వెజిటేరియన్, కూరలు, పప్పు తయారుకు నూనెలు వాడుకోవాల్సిందే. ఇక నాన్ వెజ్ తయారీలో నూనె ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. చికెన్ బిర్యానీ, మటన్, ఫిష్ , బీఫ్ బిర్యానీ తయారీలలో నూనె వాడకం తప్పనసరి. అలాగే చికెన్ ఫ్రై , క్రరీ, మటన్ ఫ్రై , క్రరీ, చేపల వేపుడు క్రరీల తయారీకి నూనె వాడకం కీలకం. టిఫిన్స్ దోస, వడ, భోండం, పూరి, ఆరిసెలు తదితర అల్పాహార పదార్థాల తయారీకి వీటి వాడకం సహజం, అవసరం. ఆంధ్రలకిష్టమైన ఆంధ్రా బిర్యానీ (బొరుగుల ఉగ్గాణి) తయారీలో గుమగుమలాడేందుకు అలాగే దీని కాంబినేషన్ బజ్జీలు వేసేందుకు నూనెను బోలెంలో నింపాల్సిందే. కర్నూలు జిల్లాలో ఈ ఆంధ్రా బిర్యానీ నందికొట్కూరు , ఎమ్మిగనూరు, అదోనీలలో పేరుగాంచింది ఇక్కడ పనిగట్టుకుని ఆంధ్ర బిర్యానీ ప్రియులు ఆయా ప్రాంతాలకు వెళ్లి రుచులు చూస్తుంటారు. తమ జీవం చాపత్యం కోసం ఉవ్విళ్ళూరుతుంటారు. క్యూ లో నిల్చొని మరీ ఓపికతో ఆలస్యం అయినా ఆరగిస్తుంటారు. ఈ ప్రాంతాలలో రోజుకు



లక్షల్లో వ్యాపారాలు చేస్తుంటారు.పేరుకు ఆంధ్ర బిర్యానీగా పేరొందిన రాయలసీమ ముఖ్యంగ కర్నూలు జిల్లాలో బొరుగుల ఉగ్గాని పేరొందింది. ఎక్కడి వారైన ఇష్టంగా తింటారు. అలాగే నాన్ వెజ్ ఫ్రై లకు పేరొందిన కోడుమూరు, ఎమ్మిగనూరు, కోసిగి, ఆదోని, ఈదుల దేవరబండ తదితీర ప్రాంతాలలో మటన్, చికెన్, ఫిష్, ఫ్రై లు నూనెలో వేంచి రుచిగ చేస్తుంటారు. ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడ రుచి కోసం వస్తుంటారు. అంతేకాదు హైదరాబాద్ ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కూడా ఇక్కడ తిని, కుటుంబు సభ్యులకు రుచిచూపించాలని పార్శిల్స్ తీసుకెళ్తుంటారు. ముఖ్యంగా ఈదుల దేవరబండ నుంచి కాల్చిన మటన్ కార్లలో వచ్చి పార్సెల్ తీసుకెళ్తారు. ఇంట బయట కుటుంబాల్లో వ్యాపారాల్లో నూనె వాడకం నిరంతర ప్రక్రియ. నూనెల్లో కల్తీ గుర్తించేదెలా ?ఆహార వంటకాల్లో మంచి నూనె వాడితే మహారోగ్యం. కల్తీ అయితే ఆరోగ్యానికి హానికరం. కల్తీతో గుండెకు సంబంధించిన వ్యాధులు అదికంగా వస్తాయి. నూనెలు వాడకుండ వంటలు చేయటం ఆసాధ్యం.

● వివరాలు 2లో

## ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

**: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ..**
**: ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు నగరపాలక సంస్థ**

**కర్నూలు, జూలై 21, ప్రభాతవార్త :**
సోమవారం ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చట్టపరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీల్లో కొన్ని..1. 19వ వార్డు చంద్రశేఖర్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికుడు బి.శ్రీనివాసరావు విన్నవించారు. 2. నెహ్రూ నగర్ నందు ఎక్కువ ఎత్తులో ఉన్న డ్రైనేజీ కాలువను సరి చేయలని స్థానిక అమీర్, హైదర్, కోరారు. 3. 43వ వార్డు ఇందిరా గాంధీ నగర్ నందు శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీ కాలువలు పునః నిర్మించాలని తేదేపా బూత్ ఇంచార్జులు సురేష్, ఈశ్వర్, ఏసు కోరారు. 4. 19వ వార్డు రాంప్రియా నగర్ నందు తమ నివాసాల వద్ద 15 సెంట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు ప్రవీణ్ రెడ్డి, గుర్రప్ప కోరారు. 5. 19వ వార్డు సుద్దవాగు ఆనుకుని ఉన్న దేవాలయ సమీప ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని శ్రీరాములు, పుల్లయ్య, తదితరులు విన్నవించారు.



# ప్రభుత్వ స్థలంలో ఇచ్చిన ఫేక్ పట్టాలను రద్దు చేయాలి ..!

**: సి ఆర్ పి సి సెక్షన్ 145ను తక్షణమే ఎత్తివేయాలి : సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ కు విజ్ఞప్తి**

**పెద్దకడబూరు, జూలై 21, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన పెద్దకడబూరు నందు స్థానిక కురవ వీధి లో సర్వేనెంబర్ 258 లో ఉన్న 14 సెంట్లు ప్రభుత్వ స్థలంలో ఇచ్చిన ఫేక్ పట్టాలను రద్దు చేయాలని అలాగే సిఆర్పిసి సెక్షన్ 145 ను తక్షణమే ఎత్తివేయాలని పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి కురువ సంఘం నాయకులు మల్లికార్జున వీర నాగప్ప మొండి నరసింహులు శివన్న కృష్ణ లక్ష్మన్న వెంకటేశ్వర్లు నాగేంద్ర పార్థ లింగన్న మరో 20 మంది సోమవారం సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన సిపిఎం రైతు సంఘం నాయకులు అని చెప్పుకొని పరమేష్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ అధికారుల నకిలీ సంతకాలతో ఫేక్ పట్టాల సృష్టించి ఇంటి పట్టాలు పాస్ పుస్తకాలు ఎంతోమందికి ఇచ్చారని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షలాది రూపాయలు వసూలు చేసుకున్నారని అలాంటి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కురువ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలంలో పబ్లిక్ మరుగుదొడ్లు ఉండేవని వాటిని అప్పటి ప్రభుత్వము తొలగించడంతో గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీ స్థలముగా ఉండేదని కురువ సంఘం ఆధ్వర్యంలో చర్చించి ఇక్కడ కమ్యూనిటీ హాల్ కానీ కురవల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస్ విగ్రహం గానీ ఏర్పాటు చేసుకుందామని తీర్మానం చేసి పంచాయతీ కార్యదర్శి కి అందించామని అధికారుల సర్వే చేయించి హద్దులు చూపించారని తెలిపారు. కానీ అదే కాలనీకి చెందిన కురువ పార్వతమ్మ మరో ఇద్దరికి ఇంటి పట్టాలు ఉన్నాయని చూపిస్తున్నారని నకిలీ పొజిషన్ సర్టిఫికెట్లు చేయించుకొని తమకు పట్టాలు ఇచ్చారని చెబుతున్నారని తక్షణమే వారి ఫేక్ పట్టాలను రద్దు చేయాలని కోరారు. ఈ స్థలంలో వివాదం సృష్టించాలనే ఉద్దేశంతోనే నకిలీ పట్టాలు చూపించి వివాదం సృష్టిస్తున్నారని వారిపై చట్టపైన చర్యలు తీసుకోవాలన్నారు గ్రామపంచాయతీ తీర్మానం సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు 14 సెంట్ల స్థలానికి హద్దులు కూడా చూపించారన్నారు. స్థలం చుట్టూ బండల పాతించి భక్త కనకదాస్ చిత్రపటాన్ని కూడా ఆవిష్కరించామని వారు గుర్తు చేశారు అక్రమంగా స్థలంపై విధించిన సిఆర్పిసి సెక్షన్ 145 ను తక్షణమే ఎత్తివేయాలని కోరారు. తమపై దయవుంచి కాలనీకి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశామని తమ విజ్ఞప్తికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

# ఏది మంచిదో.. ఏది కల్తీయో.. అయోమయం..!

**(మొదటి పేజీ తరువాయి )** : పూర్వం నుండి కూడా నూనె వాడకం అధికంగా ఉందనే చెప్పాలి. కాకపోతే గానుగలు ఆడించి స్వచ్ఛమైన నూనెలు విక్రయించేవారు . మన పూర్వీకులు కల్తీ చేయడానికి జంకేవారు. పాపం అని తలంచేవారు. వాటి జోలికి వెళ్ళేవారు కాదు. అందుకే కల్తీలేని ఆహారపదార్థాలు తీసుకునేవారు కాబట్టి మంచి ఆరోగ్యంతో బలంగా ఉండేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. మూడు, నాల్గు పదుల వయస్సు రాగానే రకరకాల వ్యాధులకు గురై బలహీన పడుతున్నారు. కొంతమంది కుర్ర వాళు పుట్టుకతో వృద్ధులనే ఓ మహాకవి అన్నట్లు కల్తీల ఆహార పదార్థాలతో వృద్ధులవుతున్నారు. మనం నిత్యం వాడే నూనెలు పామాయిల్, మంచి నూనె , రిఫైండ్ ఆయిల్, అలివ్ , ఆవాలు, నువ్వులు, కొ బ్బరి, ఆముదము , పత్తి తదితర నూనెలు మనకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. బ్రాండెడ్ కంపెనీలు వ్యాపారం నిర్వహిస్తున్నాయి . ముఖ్యంగా పామాయిల్ వాడకం అధికంగా ఉంది. అలాగే సన్ ఫ్లవర్ ఆయిల్ ప్రపంచర్య ఆత్యధికంగా వినియోగిస్తున్నారు.. ఒక అంచనా ప్రకారం 2022 లో సేకరించిన లెక్కల ప్రకారం 20,141 టన్నుల సన్ ఫ్లవర్ ఆయిల్ వినియోగం అయినట్లు అంచనా వేశారు . ప్రపంచంలో దాదాపు 80 శాతం అవసరాలు ఒక్క సన్ ఫ్లవర్ ఆయిల్ తీరుస్తుందంటే ఆశ్చర్యం. ఇలాంటి సన్ ఫ్లవర్ ఆయిల్ ను కూడా పత్తిగింజల నూనె మిశ్రమంతో కల్తీ చేస్తున్నారని తేలింది. అన్ని రకాల నూనెలను వ్యాపారులు కల్తీ చేస్తున్నారు.అన్ని రకాల వంట నూనెలను ట్రై ఆర్థో క్రెసిల్ ఫాస్పేట్ తో కల్తీ చేస్తున్నారు. ఇది భాస్వరం కలిగిన సేంద్రియ సమ్మేళనం . ఇది ఓ రకమైన పురుగుల మందు, ఈ సమ్మేళనాన్ని నూనెలో మిలితం చేయటం అత్యంత ప్రమాదకరం . ఈ విధంగా చేసిన కల్తీ ఆయిల్లను వాడటం వల్ల గుండెపోటు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తె ప్రమాదం ఉంది . ఈ కల్తీలను ఎలా గుర్తించాలని భారత (కేంద్ర) ఆహార భద్రత సంస్థ (యఫ్ యస్ యస్ ఏ ఐ ) కొన్ని సూచనలు చేస్తుంది. ఒక గిన్నెలో 2. యం.ఎల్ నూనెను తీసుకుని ఒక స్పూన్ పసుపు , వెన్నె వేయాలి . ఆ తర్వాత నూనె రంగు మారకపోతే అది కల్తీ కాదని , రంగు మారితే కల్తీని నిర్ధారించుకోవాలి. అలాగే శుభ్రమైన గిన్నెలో కొద్దిగ నూనె పోసి రెఫ్రిజిరేటర్ లో ఉంచాలి. అది స్వచ్ఛమైనది అయితే గడ్డ కట్టుతుంది. కల్తీది అయితే ద్రవంగా ఉంటుంది. అదే ఆలీవ్ ఆయిల్ అయితే 30నిమిషాల తర్వాత గడ్డ కట్టుతుంది. అలాగే తెల్ల కాగితం పై నూనె వేసి ఆరనివ్వాలి. అది జిడ్డు లేకుండా ఆరిపోతుంది .నూనె వాసన చూడటం వల్ల కూడా కల్తీని కనిపెట్టవచ్చు. స్వచ్ఛమైన నూనె దాని సహజ వాసన కోల్పోదు . అంతేకాకుండా తక్కువ ధరలకు విక్రయించే నూనె కొనుగోలు చేయరాదని వాటిని కల్తీ చేసి విక్రయిస్తున్నారని అర్థంచేసుకోవాలని అంటున్నారు. వీలైనంత వరకు బ్రాండెడ్ కంపెనీల నూననే కొనుగోలు చేయాలని యఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సూచిస్తోంది. బయట బజ్జీలు ,పూరీలు, వడలు తదితర ఆహార పదార్థాల తయారీలో వ్యాపారులు వాడిన నూనెనే రీసైకిల్ చేస్తున్నారు. దీని వల్ల అనేక రోగాలు వస్తాయని ఆందోళన వ్యక్తంఅవుతుంది. అందువల్ల కల్తీని నిరోధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమం అంటేనే చంద్రన్న..!

**– సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**
**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**దేవనకొండ,, జూలై21, ప్రభాతవార్త;**



సంక్షేమం అంటేనే సీఎం చంద్రబాబునాయుడని (చంద్రన్న), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని చెల్లెలచెలిమల, బండపల్లి, బేతపల్లి గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నన క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మొదటి యేడాది దాదాపు 11 వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరిచాడన్నారు. టీడీపీ నాయకులు రామారావునాయుడు, మల్లికార్జునగౌడ రాజశేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వాల్మీకులను కించపరిన జేసీ ప్రభాకర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల, జూలై, 21, ప్రభాతవార్త**



తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ దివాకర్‌రెడ్డి వాల్మీకివర్గానికి కించపరిచే విధంగా మాట్లాడారని ఆయన పై సీఎం చంద్రబాబునాయుడు తక్షణం చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు మురళినాయుడు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దొరబాబు డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ వాల్మీకి వర్గాన్ని ఆయన కించపరిచే విధంగా మాట్లాడాడని ఆయన పై టీడీపీ పార్టీ చర్యలు తీసుకోక పోతే టీడీపీ పార్టీకి వాల్మీకి వర్గం పై గౌరవం లేదని సంకేతాలు ప్రజలు భావిస్తారని అన్నారు.టీడీపీ పార్టీ దివాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే వాల్మీకి వర్గాలను సమీకరించి తాడిపత్రి పోలీస్ స్టేషన్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అన్నివర్గాలకు సమాన గౌరవం ఉండాలని వారు అన్నారు.నాయకులు చికెన్ రాజా, కాజ, కల్లపారి రఘు పాల్గొన్నారు.

# మాకు కుట్టు మిషన్,సర్టిఫికేట్‌లు ఇవ్వాలని ధర్నా

**గోనెగండ్ల, జూలై 21, ప్రభాతవార్త :**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం మా శిక్షణా కాలం 90 రోజులు పూర్తి అయింది. మాకు ఇవ్వాల్సి ఉచితంగా కుట్టుమిషన్,సర్టిఫికేట్‌లను ఇవ్వాలని కోరుతూ సోమవారం కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం దగ్గర మహిళలు ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో మణిమంజరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోనెగండ్ల గాజులదిన్నె,హెచ్ కైరవాడి, అలువాల, గ్రామా లకు చెందిన మహిళలు కుతిజాబీ, మీనాక్షి, కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ద్వార ఏప్రిల్ 8వ తేదిన నుంచి జూలై 21వ తేది వరకు 90 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్నాము. 90రోజులు పూర్తి అయిన వెంటనే ఉచితంగా కుట్టు మిషన్,సర్టిఫికేట్ ఇస్తామని అప్పట్లో అధికారులు చెప్పారు.కాని ఇప్పుడు మాత్రం శిక్షణా కేంద్ర నిర్వాహకులు మరో నెల రోజులు శిక్షణకు రావాలని చెపుతున్నారు.మండలంలోని ఇతర గ్రామాల నుంచి వ్యయప్రాయాసలకోర్చి ఇక రావడానికి ఇబ్బందిగా మారింది.కావున నిబంధనల ప్రకారం 90రోజులు పూర్తి చేసుకున్నాము కావున మాకు కుట్టుమిషన్,సర్టిఫికేట్ ఇవ్వాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పలు గ్రామాల మహిళలు రాధిక, వెంకటేశ్వరమ్మ, సువర్ణ,మనిషా, దుర్గాభవాని, నసీమా, లక్ష్మిదేవి, ముంతాజ్‌బేగం తో పాటు మరో 20 మంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలి

**ఆదోనిలీగల్, జూలై21, ప్రభాతవార్త;**

ప్రభుత్వ హాస్టల్‌కు దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్‌లో సీటు కేటాయించాలని పీడీఎస్‌ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో సీట్ల కోసం విద్యార్థులు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా సీట్లు లేవని హాస్టల్ అధికారులు చెబుతున్నారన్నారు. మరొక హాస్టల్ అయినా ఏర్పాటు చేసి పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు సీట్లు కేటాయించాలని కోరారు. నాయకులు గణేష్, ప్రవీణ్, రాజేష్ పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల మనుగడ కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

**– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు**



**రుద్రవరం, జూలై 21,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతిఒక్కరు మొక్కలు నాటి భవిష్యత్తు తరాల మనుగడ కోసం కృషిచేయాలని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి ప్రకృతి సమాధాన సంఘటన (బిపిఎస్ఎస్ ట్రీ ప్లాంటేషన్ గ్రూప్) సహాయ సహకారంతో వాసవీ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు శివమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బషీర్ అహమ్మద్, పీడీ శ్రీనివాసులు సమక్షంలో స్కూల్ మరియు హాస్టల్ అవరణలో మొక్కలు నాటి నీరు పోశారన్నారు. ఇంచార్జీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇందులో ప్రతిఒక్కరు మొక్కలు నాటి భావి తరాల మనుగడకు ఆ మొక్కలను పెంచాల్సిన బాధ్యత మనకుందని పచ్చదం పెంపొందించడంలో ప్రతిఒక్కరం భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఇప్పటికే ఎన్‌జిఓ సంస్థ ద్వారా మొక్కలు నాటడం ప్రారంభించామని ఆయన తెలిపారు. అలాగే జూలై ఆగష్టు మాసాలు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఈరెండు నెలల్లో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించేవిధంగామొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఆలోచన బాగున్నా అచరణ లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని ఆయన తెలిపారు. రజనిదేవి, నాజియా మున్నిసా, గౌషియా, రఫీ, పాపయ్య, నాగరాజు, లక్ష్మి, లలిత, జ్యోతి ప్రియ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పగిడ్యాల గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యకార్యక్రమానికి శ్రీకారం

**పగిడ్యాల, జూలై 21,ప్రభాతవార్త :**



పగిడ్యాల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అందులో బాగంగా అవుట్‌పోస్టు సమీపంలో సోమవారం డ్రైనేజికాలువలో వున్న చెత్తా చెదారం పూడుకపోయిన మట్టిని తొలగించేపనులు చేపట్టారు. 3వ శనివారం స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో బాగంగా గ్రామములోని కాలనీలలో మండల ప్రత్యేక అధికారి నగేష్, తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న అధ్వర్యంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు డ్రైనేజి కాలువలో చెత్తాచెదారం పేరుకుని పోయినందున దుర్గంధం వెదజల్లుతుందనీ, కాలనీవాసుల ఆరోగ్యాలను దృష్టిలో వుంచుకుని డ్రైనేజి కాలువను శుభ్రం చేయించాలనీ కాలనీవాసులు కోరారు. దీంతో స్పందించి అనుకున్న తడువుగా పనులను చేపట్టారు. డిప్యూటీ ఎంపిడిఓ అబ్దుల్ రహిమాన్, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న జెసిపి ద్వారా చేపట్టిన డ్రైనేజి కాలువను శుభ్రం చేస్తున్న పనులను పరిశీలించారు. దగ్గరవుండి జెసిబితో డ్రైనేజి కాలువలో ఉన్న చెత్తాచెదారం పారిశుద్ధ్య సిబ్బంది తొలగించగా డ్రైనేజి లేనిచోట పొలాల నుండి వచ్చే వరదనీరు పారేకాలువ మట్టితో పూడిపోవడంతో జెసిబి తో మట్టిని తొలగించే పనులు సక్రమంగా చేపట్టాలనీ సూచించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ డ్రైనిజిలో చెత్తా చెదారం వేయరాదనీ గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసిన డస్టుఫిన్‌లో వేయాలనీ కాలనీవాసులకు సూచించారు. ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని తమ చుట్టూవున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవలసిన బాద్యత ఎంతైనా వుందనీ డిప్యూటీ ఎంపిడిఓ అబ్దుల్ రహిమాన్, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న తెలిపారు. వీరి వెంట పగిడ్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి వీన్న యాదవ్ పాల్గొన్నారు.

# భానుముక్కలలో వర్షం కోసం వనభోజనాలు



**పాములపాడు రూరల్, జూలై 21,ప్రభాతవార్త:**

పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో సోమవారం గ్రామ ప్రజలు వర్షం కోసం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈసంవత్సరం ఖరీఫ్‌సీజన్ పెద్ద వర్షాలు లేకపోవడం, బావులకు నీళ్లు రాకపోవడంతో గ్రామ రైతులు విత్త నాలు ఒక దఫా పంటలు చెడగొట్టి మళ్లీ విత్తనాలు వేశారు. రెండవసారి విత్తనాలు వేసినప్పటికి పెద్ద వర్సాలు రాక పోవడంతో పంటు ఎండుముఖం పట్టాయి. దీంతో వర్షంకోసం గ్రామస్థులు గత వారం రోజుల నుండి ప్రార్థనలు, పూజలు చేస్తు గ్రామంలోని బొడ్రాయికి నీళ్లు పోసి పూజలు నిర్వహించారు. సోమవారం మతాలకు అతీతంగా గ్రామప్రజలందరు ఊరిబయటకు వెళ్లి పొలిమేరలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు వారివారి మతాల వారిగా వర్షం కోసం పూజా కార్య క్రమాలు నిర్వహించి వనభోజనాలు చేశారు.

# వైసీపీ రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శి భూమా కిశోర్ ఎంపిక పట్ల హార్షం

**రుద్రవరం, జూలై 21, ప్రభాతవార్త :**



ఆళ్లగడ్డ వైసీపీ నాయకులు భూమా కిశోర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల తాలూక వైఎస్సార్‌సీపీ నాయకులు గంధం భాస్కర్‌రెడ్డి హార్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమా కిశోర్‌రెడ్డి వైసీపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమా కిశోర్‌రెడ్డిని ఈ పదవికి ఎంపిక చేయడం ఆయన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కిశోర్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ఆళ్లగడ్డ తాలూక తిరుగులేని నాయకుడిగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# టిడిపి కక్ష సాధింపులు ఆపాలి

**తుగ్గలి, జూలై 21, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను టార్గెట్‌గా చేసుకొని కక్ష సాధింపుకు గురి చేస్తోందని వెంటనే ఆపాలని వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్లా నగేష్‌యాదవ్ తెలిపారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో తప్పుడు విచారణలు, అ క్రమ అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేదింపులకు గురి చేస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే ఏమాత్రం సహించబోమన్నారు. ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడుతామని,అధికాఆరం శాశ్వతం కాదని, అధికారులు శాశ్వతం.భవిషత్తును దృష్టిలో పెట్టుకొని పని చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రజలు, వైసిపి పెద్దిరెడ్డి కుటుంబానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

# రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులుగా డాక్టర్ సైపుల్లా, మేఘనాథ్ రెడ్డి ఎన్నిక




**ఆదోని, జులై 21, ప్రభాతవార్త :**

ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ సైపుల్ల, మేఘనాథ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జూబ్లీ హాల్ లో రోటరీ క్లబ్ సమావేశం రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని త్రివిక్రమ్ జోషి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ హాజీ, ముఖ్య అతిథిగా ఆదిత్య నర్సింగ్ డాక్టర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆదోని నూతన అధ్యక్ష డాక్టర్ సైపుల్లా, మేఘనాథ రెడ్డి ట్రెజరర్ గా షణ్ముఖ తో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ త్రివిక్రమ్ జోషి మాట్లాడుతూ ప్రపంచంలో పోలియో మహమ్మారినీ అంతమొందించడంలో రోటరీ సేవలు ఎనలేనివని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు, ఉచితంగా కంటి ఆపరేషన్లు, దివ్యాంగులకు సైకిల్ ట్రైలు, విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల్లో వసతులు, చెట్లు నాటడం లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఏడాది జరిగే సేవా కార్యక్రమాలను ఈ ఏడాది కూడా దిగ్విజయంగా నిర్వహిస్తామని అన్నారు. అంతకుముందు గత ఏడాది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి మాజీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జీవన్ సింగ్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ప్రశాంత్ గాంధీ, భరత్ షా, సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాచోటీ సుబ్బయ్య, వినోద్ జైన్, వికాస్ జైన్, పద్మనాభయ్య శెట్టి, సోమశేఖర్ రెడ్డి, సాబీర్ అహ్మద్, అమిత్ గాంధీ, ఇతేష్, విట్ట రాజేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు శ్రమించి పథకాలతో రావాలి

**– వీసీ ఆచార్య వెంకటబసవరావు**



**కర్నూలు విద్య, జూలై 21, ప్రభాతవార్త:**

క్రీడాకారులు నిరంతరం శ్రమిస్తే జాతీయ అంతర్జాతీయస్థాయిలో పథకాలు వస్తాయని రాయలసీమ యూనివర్సిటి వీసీ క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. సోమవారం క్లస్టర్ యూనివర్శిటి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ద్వితీయ బిఎస్సీ విద్యార్థి వై మహేష్, వీసీ ఆచార్య వి వెంకటబసవరావును కలిసి నేటి నుండి నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు బయలుదేరారు. వీసీ క్రీడాకారుడిని అభినందించి అనంతరం మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీల్లో మంచి క్రీడా ప్రతిభ కనబరచి మన భారతదేశానికి పథకాలు తీసుకురావాలని దాని ద్వారా మన రాష్ట్రానికి క్లస్టర్ విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి క్రీడాకారుడికి పోటీలు ప్రారంభమయ్యే సమయంలో తీవ్రమైన ఒత్తిడి ఉంటుందన్నారు. ఒత్తిడిని జయిస్తే విజయం తథ్యమన్నారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలకు ప్రొత్సాహకాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని ఉపయోగించి పథకాలు సాధించి క్రీడా కోటాల్లో ఉద్యోగాలు పొందాలన్నారు. వై మహేష్ 82 నుంచి 85 కేజిల విభాగంలో స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా ఆధ్వర్యంలో వీరు అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాయలసీమ యూనివర్శిటి రిజిష్టర్ ఆచార్య విజయ్‌కుమార్ నాయుడు, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి, క్లస్టర్ యూనివర్శిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాలకు విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలి

**ఆదోనిలీగల్, జూలై21, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణం నుంచి ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సోమవారం సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని పట్టణం నుంచి దాదాపు 15 నుంచి 200 మంది దాకా విద్యార్థులు ఎర్రకోట కళాశాలకు వెళ్తున్నారన్నారు. కానీ విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి

**నందికొట్కూరు, జూలై 21, ప్రభాతవార్త :**

అంగన్వాడీ కార్యకర్తలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న ఎఫ్.ఆర్.ఎస్.యాపులను వెంటనే రద్దు చేసి పనిభారాన్ని తగ్గించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్తానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద వరలక్ష్మి అధ్యక్షతన ధర్నా చేసి సిడిపివో మంగవల్లికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ మధార్‌బీ మాట్లాడుతు రోజురోజుకు పెరిగిపోతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలను సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు మరియు బాలింతలకు పిల్లలకు అంధిస్తున్న సరుకులు పోషణ బాల సంజీవిని యాప్ ద్వారా ఇవాల్వాలని నిర్ణయించడం జరిగిందని అయితే నిత్యావసర సరుకులు, గుడ్లు ఒకేసారి రావడంలేదని వారు తెలిపారు. లబ్దిదారులకు ఇచ్చే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్‌పోన్లు పనిచేయక పోవడం ఎన్నో అవాంతరాలు ఎదురు అవుతున్నాయని దీంతో గంటల కొద్ది కేంద్రాలలో వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని దీంతో వారు మానసిక ఒత్తిడికి గురై రోగాలబారున పడుతున్నారని వారు ఆంధోళన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పంధించి ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ను రద్దు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, శైలజ, లక్ష్మి, కుసుబీ, ప్రసన్న, సుబ్బమ్మ, సరస్వతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీజినల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పత్తికొండ, జూలై 21, ప్రభాతవార్త :**



సీజినల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగామాన కల్పించారు. సోమవారం పత్తికొండ గ్రామంలోని సచివాలలయ పరిధిలోని 11,14, వార్డులలో సూపర్‌వైజర్లు సాయిబాబా, వెంకటేశ్వర్లు, ప్రకాష్ మరియు ఏఎన్ఎంలు ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇంటి పరిసరాలలో సుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉన్న డ్రమ్ములు, బక్కెట్లలో దోమ లార్వాలను పరిశీలించారు.వెంటనే స్తానికులను అప్రమత్తం చేసి శుభ్రం చేయించారు. కాలనీలలో ఎవరకైన జ్వరాలు వస్తే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం..!

: కె.జి నుండి పి.జి.వరకు విద్యారంగ సమస్యలను పరిష్కారం కోరుతూ పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు
: ఎస్.ఎండి రఫీ కలెక్టరేట్ ఎదుట ధర్నా



కర్నూలు, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ అన్నారు.సోమవారం నాడు కర్నూలు కలెక్టరేట్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పి. డి ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ స్కాలర్షిప్ప నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్దభవనాల్లో ఆకలి కేకలతో అలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగలం పాదయాత్రగా ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ప్రధానంగా జిల్లాలో ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా శాశ్వత భవన నిర్మించాలని, ఎమ్మిగనూరు ఆదోని మధ్యన ఉన్న మెడికల్ కళాశాల పాలన పున ప్రారంభించి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విదేశీ పర్యటనలు చేయడం దారుణమని అన్నారు. ఈనెల 25వ తారీఖున విజయవాడ నగరంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సంస్థలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, జిల్లా సహాయ కార్యదర్శి కె. సోమశేఖర్ మద్రిస్వామి, అఖిల్, పి.వై.ఎల్ జిల్లా నాయకులు నవీన్, సురేంద్ర, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వినోద్, కిరణ్, వంశీ, హరి, వినయ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆకుకూరలు

వెలుగోడు, జూలై 21, ప్రభాతవార్త:



స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ద్వారా పండించిన ఆకుకూరల స్టాళ్ళను మండల అభివృద్ధి అధికారి మధుసూధన్‌రెడ్డి, ఏవో స్వాతి సంధర్శించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రైతులు అందరు రసాయనిక ఎరువులు మరియు పురుగుమందుల వాడకాన్ని తగ్గించి ప్రక్రుతి వ్యవసాయంపై మొగ్గు చూపాలన్నారు. రసాయనిక ఎరువుల బదులు జీవన ఎరువులు మరియు సేంద్రయ ఎరువుల వాడకం వలన భూమి సారవంతం అవుతుందని మరియు ఆరోగ్యకరమైన పౌష్టిక విలువలు గల ఆహార ఉత్పత్తులను పండించ వచ్చునని తెలిపారు. కాబట్టి రైతులందరూ అజోల్ల రైజోబియం మరియు పాస్పరస్ సాల్యుబ్లైజింగ్ బ్యాక్టిరియా ఇలాంటి జీవన ఎరువుల వాడకంపైన దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్ఎఈ శ్రీనువసు, ఏపివో నాగజ్యోతి, మాజీ సర్పంచ్ అబబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ యాప్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఆస్పరి, జూలై 21, ప్రభాతవార్త:




కూటమి ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అంగన్వాడీ లడ్డిదారులకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని సిఐటియు మండల అధ్యక్షుడు రామాంజినేయులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్తానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఆస్పరి ప్రాజెక్టు పరిధిలోని ఆస్పరి, దేవనకొండ మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు విశ్వాకుమారి,జ్యోతిల అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్లలో లబ్దిదారులకు ఫేస్ యాప్‌ల ద్వారా సరుకులు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ యాప్‌లను తీసుకురావడంతో అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్‌పోన్లు పని చేయక నెట్ సిగ్నల్ సరిగా రాక చాల ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటిపి ద్వారా లబ్దిదారులకు సరుకులు మంజూరు చేయాలని అధికారులు చెప్పడంతో ఒక్కోసారి ఓటిపి రాక ఆలస్యం అవుతన్నదని దీంతో సరుకులు పంపిణి చేయలేక పోతున్నామని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాప్‌లను రద్దు చేసి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి 124 నెలలు అయిన ఆ ఊసేలేదని వారు తెలిపారు. యాప్‌లను రద్దు చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. సిఐటియు సీనియర్ నాయకులు బాలకృష్ణ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, అంగన్వాడీ కార్యకర్తలు బేగం, రాధమ్మ, లతా, జానకి, లక్ష్మిదేవి, కవిత, చిట్టెమ్మ, సుజాత పాల్గొన్నారు.

## టిబి ముక్తిఅబియాన్‌ను సద్వినియోగం చేసుకోండి

చాగలమర్రి, జూలై 21, ప్రభాతవార్త:



టిబి శాశ్వత నిర్మూలన కోసం ప్రభుత ం చేపట్టిన టిబి ముక్తిఅభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టీబీ వైద్యులు పీటర్ తెలిపారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి టీబీకి చెందిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రతినెల సుమారు 200 టీబీ కేసులు నమోదు అవుతున్నాయని వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. మధుమేహం ఉన్నవారు, బరువు తక్కువ ఉన్నవారు. మద్యపానం, పొగ త్రాగేవారు 60 ఏళ్ళ పైబడిన వారు గత ఐదు సంవత్సరాల్లో టీబీ చికిత్స తీసుకున్న వారికి రోగం పునరావృతం కావచ్చన్నారు. గత మూడు సంవత్సరాలు టీబీవారితో సన్నిహితంగా వున్న వారు వారికి కొన్ని లక్షణాలు కనిపిస్తున్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కేటగిరిలకు చెందిన హైరిస్క్ వున్నవారిని గుర్తించి వారి పరీక్షలు ఎక్స్ రే, అవసరమైన ఇతర రక్తపరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తు గుర్తించి తక్షణ చికిత్స అందించడం ఈ కార్యక్రమం ద్వారా టీబీ వ్యాధి పట్లప్రజల్లో అవగహన పెంచడం ప్రజలు తమ ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండేలా చేయడం రోగాన్ని శాశ్వతంగా నిర్మూలించే లక్ష్యంతో ఆరోగ్యశాఖ కృషిచేస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యులు ఇమ్రాన్, హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస నాయక్, ఫార్మసిస్టు రాజేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్నిరంగాలలో విఫలం..

– వైసిపి రైతువిభాగం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరెడ్డి

పగిడ్యాల, జూలై 21, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందనీ వైసిపి రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి పర్వతరెడ్డి గారి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటనలో జలహారతికి వచ్చిన సందర్భంగా హంద్రీనీవా సుజల స్రవంతి తానే నిర్మించాననీ అబద్దపుమాటలు చెప్పడం శోచనీయమన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి హాయాంలో హంద్రీనీవా, ముచ్చుమర్రి, లింగాల ఎత్తిపోతల పథకాలు జలయజ్ఞం ద్వారా వివిధప్రాజెక్టులు చేపట్టి రైతుల కలలను సాకారం చేసిన ఘనత వైఎస్ రాజశేఖరెడ్డికి దక్కుతుందన్నారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గుండ్రేవుల, చిత్రావతి ప్రాజెక్టులు నిర్మిస్తామనీ అబద్దపు హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. యువనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలలో గెలుపొందిన వెంటనే రైతుల, ప్రజల సంక్షేమం దృష్టిలోవుంచుకున రైతు భరోసా, నవరత్నాలు మాట తప్పకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రముఖ్యమంత్రి గా పదవీ బాద్యతలు చేపట్టిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడిచిన రైతులకు రూ. 20000లు రైతు భరోసా , నిరుద్యోగ భృతి, ప్రతి మహిళలకు రూ. 15000లు, ఏటా 4లక్షల ఉద్యోగాలు ఇస్తామనీ హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా వెంకటనే ఇవ్వాలనీ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసి తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విదానాలను అవలంభిస్తున్న రాష్ట్రముఖ్యమ ంత్రికి రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారనీ వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పర్వతరెడ్డిగారి శ్రీనివాసులురెడ్డి అన్నారు.

## అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

ఆదోని, జులై 21, ప్రభాతవార్త :




ఆదోని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులుస్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శివారెడ్డి సోమవారం తెలిపారు. బోటనీ, కామర్స్, ఎకనామిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, తెలుగు మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులకు అవకాశం ఉందన్నారు. సంబంధిత సబ్జెక్టుల యందు పోస్టుగ్రాడ్యుయేషన్లో 55 శాతం మార్కులతో పాసైన వారు అర్హులన్నారు. అదేవిదంగా పీహెచ్డీ, యన్ ఈ టి, యస్ యల్ ఈ టి. ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును అని కూడ తెలిపారు.పై అర్హతలు కలిగి ఉండి విద్యాబోధన యందు ఆసక్తి కలవారు మీ యొక్క సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్ తీసుకొని మంగళవారం (22/07/2025) ఉదయం 10:00తిలీ గంటలకు కళాశాల యందు సంప్రదించాలని తెలిపారు. దానితోపాటుగా అదే రోజున డెమో నిర్వహించి ఎంపిక చేయబడును. పూర్తి సమాచారం కొరకు ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9866041775కు సంప్రదించగలరు.

## ప్రశాంతవాతావరణంలో దేవాలయాల వేలం పాటలు

రుద్రవరం, జూలై 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వెలసిన శ్రీఈశ్వర, శ్రీరామ ఆంజనేయ ఈశ్వరమ్మ దేవాలయాలకు సంబంధించిన 19.699 ఎకరాల భూముల కౌలు వేలం పాటలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. సోమవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ గోపీ ఆధ్వర్యంలో కార్యనిర్వాహణ అధికారి రామాంజనేయ శర్మ అధ్యక్షత సోమవారం కౌలు వేలం పాటలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాలుగు దేవాలయాలకు సంబంధించి 19.99 ఎకరాల భూములున్నాయన్నారు. వీటికి వేలం పాటలు నిర్వహించగా రూ.3,42,000లు రాగ గత సంవత్సరం కంటే ఈసంవత్సరం రూ.46 వేలు ఆదాయం వచ్చిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహమ్మద్ రఫీ అదేశాల మేరకు ఏఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, పోలీస్ బందోబస్తు నిర్వహించారు. గ్రామ పెద్దలు నారాయణరెడ్డి,నరసింహారెడ్డి,రమణ,సాయిరెడ్డి,జూనియర్ అసిస్టెంట్ శివ, రైతులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా..!

: డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి శాంతిక

కర్నూల్ హాస్పిటల్, జూలై 21, ప్రభాతవార్త :



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, కర్నూల్ లో ఆశా కార్యకర్తలకు ఫిర్యాదుల పరిష్కార వేదిక ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శాంతి కళ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే జిల్లాలో పని చేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యల వినతి పత్రాలను స్వీకరించి వారి సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ తీసుకుంటామని తెలియజేశారు. ఆశా కార్యకర్తలు అన్నీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను గ్రామ ప్రజలకు తెలియజేసి వారికి అన్నీ ఆరోగ్య సేవలను అందించాలని తెలియజేశారు . జిల్లా వ్యాది నిరోధక టీకాల అదికారి – డా// వై. నాగ ప్రసాద్ బాబు, పిఓ ఆర్ బి ఎస్ కే ఎన్ సి డి డాక్టర్. మహేశ్వర ప్రసాద్, ఐ/ సి డిపిహెచ్ఎన్ఓ, అన్నపూర్ణమ్మ, కుతుబుద్దీన్, డీసీఎం ప్రసాద్, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం కొత్త పైపులైన్ ఏర్పాటు

: నగరడోన పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ

చిప్పగిరి, జులై, 21, ప్రభాతవార్త :




మండలంలోని నగర డోన గ్రామంలో కొత్త సచివాలయం నుండి ట్యాంక్ వరకు కొత్త పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సిసింద్రీ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ మాట్లాడుతూ త్రాగునీటి సమస్య తలెత్తకుండా, ఉండేందుకు ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ నిధులతో కొత్త పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. దీంతో త్రాగునీటికి సమస్య తలెత్తకుండా పూర్తి పరిష్కారం దొరుకుతుంది అన్నారు. గ్రామ సర్పంచ్ మల్లమ్మ ఆధ్వర్యంలో పైప్ లైన్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేయించి డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నట్లు బ్లీచింగ్ పౌడర్ చల్లి వీధులను శుభ్రపరుస్తున్నట్లు కూడా తెలిపారు. పంచాయతీ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుద్ధ పనులు చేపడుతున్నామన్నారు. నీటి ట్యాంకులు శుభ్రం చేయించి ప్రజలు అనారోగ్యాలు బారిన పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు

పాములపాడు రూరల్, జూలై 21,ప్రభాతవార్త:



పాములపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో కర్నూలు అమరావతి ప్రధాన రహదారిపై తుఫాన్ వాహనాన్ని మోటార్ సైకిల్ ఢీకొని రుద్రవరం గ్రామానికి చిలకల రాజు అనే వ్యక్తికి గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు శ్రీశైలం కర్నాటకు వెళ్తున తుఫాన్ వాహనాన్ని చిలకల రాజు మోటార్‌పై వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో అదుపుతప్పి తుఫాన్ వాహనాన్ని ఢీకొని గాయాలు అయ్యాయి, 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పాములపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## బాలింతకు పౌష్టికాహారం ఇవ్వని అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

గోనెగండ్ల, జూలై 21, ప్రభాతవార్త :



చిన్నమరివీడు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ గర్భవతి, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వకుండా వేదిస్తున్నారని, చిన్న మరివీడు గ్రామానికి చెందిన బాలింత బండారు తేజ,ఆమె తల్లి దండ్రులు సుశాంతు, బతకమ్మ, ఆరోపించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బాలింత బండారు తేజ తన 23 రోజుల చిన్నారి, తన తల్లిదండ్రులతో కలసి నిరసన తెలిపారు. ఎంపీడీవో మణిమంజరి తమ గోడును వివరించారు. చిన్నమరివీడు గ్రామానికి చెందిన బండారు తేజను పెసలదిన్నె గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు.బండారు తేజ గర్భవతి కావడంతో ప్రసవం కోసం పుట్టిని ్నళ్లు అయిన చిన్నమరివీడులోని తన తల్లిదండ్రులు ఇంటికి 8వ నెల గర్భవతి ఉన్న సమయంలో వచ్చింది. గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో పేర్లును నమోదు చేసుకొని పౌష్టికాహారం అందజేస్తారు.అయితే ఆ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్,గర్భవతి బండారు తేజ పేరును నమోదు చేసుకొని గర్భవతి ఉన్నప్పటి నుంచి ప్రతి నెల వేలి గుర్తు వేయించుకొని పౌష్టికాహారం మాత్రం ఇవ్వడం లేదు. మాకు పౌష్టికాహారం ఇవ్వాలి కదా అని అడిగితే ఇచ్చేది లేదు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని అంగన్‌వాడీ టీచర్ దురుసుగా మాట్లాడుతుందని ప్రసవం జరిగిన తరువాత కూడా పౌష్టికాహారం ఇవ్వక పోవడం తో టీచర్‌పై తగు చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఇందుకు స్పందించిన ఎంపీడీవో అంగన్‌వాడీ టీచర్‌తో మాట్లాడారు, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు పెరగాలి

నందికొట్కూరు, జూలై 21, ప్రభాతవార్త:



ఓపెన్ స్కూళ్ళలో 10వ తరగతి అడ్మిషన్లు పెరగాలని మండల విద్యాధికారి పి.సుబాన్ తెలిపారు. సోమవారం స్తానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటి వారి 10వ తరగతి అడ్మిషన్లపై సమావేశం నిర్వహించారు.ఎం.ఇ.వో. మాట్లాడుతు 14 ఏళ్ళు నిండిన వారు 10వ తరగతి ఓపెన్ స్కూల్ నందుకు చేరవచ్చునని, అలాగే చిన్న చిన్న ఉద్యోగాలు చేసేవారు ఇందులో చేరవచ్చునని ఆయన తెలిపారు. పి.4 ద్వారా ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ప్రతి ఒక్కరు మూడు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, ఎంఇవో-2 శ్రీనువాసులు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు,

## బీసి బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

పత్తికొండ, జూలై 21, ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో బీసి బాలికల వసతి గృహం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఏర్పాటు చేయాలని బీసి సంఘం నాయకులు డిమాండ్ చేసారు. నాయకులు ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి అనంతరం పట్టించుకోవడంలేదని ఒకే హాస్టల్‌లో అందరిని ఉంచడం విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిన సంభందిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తూత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో విఫలమయ్యారని బీసి సంఘం నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు.ఇంత జరుగుతున్న విద్యార్థి సంఘాలు మౌనంగా ఉండడం పట్ల వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాఆవున ఇప్పటికైన పాలకులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పత్తికొండలో బీసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## తాండాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తుగ్గలి, జూలై 21, ప్రభాతవార్త:



గిరిజన తాండాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా పని చేస్తుందని టిడిపి కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తతుగ్గలి నాగేంద్ర, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మీదే తాండా, చిగుర్లగుట్ట తాండా, లక్ష్మితాండ, గ్రామాలలో టిడిపి నాయకులు హీరూ నాయక్, లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, హనుమంతునాయక్‌ల సమక్షంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన తాండాలలో ఇంటింటికి వెళ్ళి సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు గిరిజన తాండాలను అభివృద్ధి చేసి ప్రజలను ఆర్థికంగా బలోపితం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని పాలన చేస్తున్నాడన్నారు. ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడుచౌదరి, సొసైటి చైర్మన్ అప్పవేణు, మనోహర్, మిద్దె వెంకటేష్,చిన్న వెంకట్‌నాయయక్, గోవిందునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ జయరాంనాయక్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫేస్ యాప్‌ను తొలగించాలి

– అంగన్‌వాడీ వర్కర్ల డిమాండ్

ఆలూరు, జూలై21, ప్రభాతవార్త;



అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు ఫేస్ యాప్ విధానాన్ని తొలగించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఆలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఏపీ అంగన్‌వాడీ మండల నాయకులు జయశ్రీ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి మాట్లాడుతూ అంగన్‌వాడీల లబ్ధిదారులకు ఫేస్ యాప్‌ల ద్వారా సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను కొత్తగా తీసుకురావడం వల్ల అంగన్‌వాడీలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే యాప్‌ను తొలగించాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ శంకర్‌కు అందజేశారు. సీఐటీయూ నాయకులు కృష్ణ, అంగన్‌వాడీ వర్కర్ల సంఘం నాయకురాళ్లు బాలరంగమ్మ, భారతి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## కౌతాళం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా వెంకటపతిరాజు ప్రమాణస్వీకారం

– రైతుల సంక్షేమానికి కృషి చేస్తా – చైర్మన్ వెంకటపతిరాజు

కౌతాళం, జూలై21, ప్రభాతవార్త;



కౌతాళం మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా వెంకటపతిరాజు సోమవారం ప్రమాణ స్వీకారం చేశరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఐర్మన్‌గా ఎన్నికైన వెంకటపతిరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మేలు చేయాలని దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటపతిరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. తన ఎన్నికకు కారణమైన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివమోహన్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి కొట్రేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, కురుగోడు, దొడ్డన్నగౌడ్, అబ్దుల్ రహమాన్, సోమశేఖరచౌదరి, శివప్పగౌడ్, రాజాబాబు, మంజునాథ ధని, భీమయ్య పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే బలిజలకు న్యాయం

– నామినేటెడ్ పదువులు పొందిన వారికి రోపా ఘన సన్మానం

కర్నూలు విద్య, జూలై 21, ప్రభాతవార్త:




బలిజలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి కర్నూలు బలిజ సంఘం తరుపున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నామినెటెడ్ పదువు పొందిన మైలేరి సురేఖ, యుద్దం వెంకటరమణలకు ఘన సన్మానం చేశారు. నగరంలోని డివిఆర్ హోటల్‌లో రాయల్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా ఆధ్వర్యంలో బలిజ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు నూతన చైర్మన్ మైలేరి మల్లయ్య సతీమణి మైలేరి సురేఖ, ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ యుద్ధం వెంకటరమణను ఘనంగా సన్మానించారు. బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి చంద్రబాబు అహోబిల బలిజ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్‌కుమార్ రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో బలిజలు కీలకపాత్ర పోషించారు. జనాభా ప్రకారం నామినెటెడ్ పదువుల్లో మరింత ప్రాధాన్యం కల్పించాలని పేర్కొన్నారు. జనసేన రాష్ట్ర నాయకత్వం నుంచి చింతా సురేష్, జవాజీ రేఖ, పసుపల పవన్‌కుమార్, కొణిదేల శ్రీనివాస్, పూజల రాము, కొండా విజయ్, జిల్లా బలిజ సంఘం నేతలు అంచ పెద్దస్వామి, కొట్టె చెన్నయ్య, బిప శ్రీనివాసరావు, దంతెల రమణ యుద్ధం శ్రీకాంత్, తులువ గోపాల్, రామనాధ్, బాలరాజు సుబ్రమణ ్యం, బత్తుల గంగాధర్ గన్నపురెడ్డి శ్రీనివాస్, మధుసూధన్‌రావు మణికంఠ హోమ్స్ లక్ష్మినారాయణ, బిఎస్ఎన్ఎల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పేరులేని రైతులు అర్జీలు సమర్పించాలి

– మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్

గడివేముల, జూలై21, ప్రభాతవార్త;



అన్నదాత సుఖీభవ పథకంలో పేరులేని రైతులు ఈనెల 23వ తేదీలోపు అర్జీలు సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. ఆర్ఐ వెంకటరమణ అధ్యక్షతన సోమవారం స్థానిక కార్యాలయంలో వీఆర్వోలకు, వ్యవసాయ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో అర్హులై ఉండి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతులు ఈనెల 23వ తేదీలోపు సంబంధిత రైతుసేవా కేంద్రాల్లో అర్జీలు సమర్పించాల్సి ఉంటుం దన్నారు. ఆధార్‌నంబర్‌తప్పు పడిన రైతులు, జాయింట్‌ఎల్‌పీ సమస్య ఉన్న రైతులు, చనిపోయిన వ్యక్తి వారసులు మ్యూటేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, అలాగే రెవెన్యూ సమస్యలకు సంబం ధించి ఉన్నవాళ్ల మీ అర్జీలను వీఆర్వోలకు మరియు రైతుసేవా కేంద్రం సిబ్బందికి ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతిరైతుకు పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రైతు సేవ కేంద్రాల్లోని నోటీసు బోర్డులో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హుల జాబితాను ప్రదర్శిం చడం జరిగిందన్నారు. వీఆర్వోలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవనకొండ పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది కొరత..!

– గర్భిణీలు, బాలింతలకు అందని వైద్యసేవలు

దేవనకొండ, జూలై21, ప్రభాతవార్త;




మండలకేంద్రమైన దేవనకొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో వైద్య సిబ్బంది కొరత వేధిస్తోంది. ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు లేకపోవడంతో ప్రజలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. రక్త పరీక్షలు చేయించుకునేందుకు పుచ్చకాయలమాడ పీహెచ్‌సీలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మంగళవారం, గురువారం, శనివారాల్లో మాత్రమే ఆసుపత్రికి వస్తున్నాడు. దీంతో ప్రజలు ఆ మూడురోజుల్లోనే రక్త పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి ఆసుపత్రికి రెగ్యులర్ ల్యాబ్‌టెక్నీషియన్, స్టాఫ్ నర్సును నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవస్థానాలకు నూతనంగా చైర్మన్‌ల ఎన్నిక



బండిఆత్మకూరు, జూలై 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పార్నపల్లె గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయ వేణుగోపాలస్వామి దేవ స్థానంతో పాటు వీరభద్రస్వామి దేవస్థానం నూతన చైర్మన్లతో ప్రమాణస్వీకారం చేసినట్లు అయా దేవస్థానాల ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తెలిపారు. శ్రీఆంజనేయ వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్‌గా పోతిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సభ్యులుగా మంగలి శివమ్మ, కరుణమ్మ, నాగలక్ష్మి, సుబ్బమ్మ, రంగమ్మ, వసంతలను ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరభద్రస్వామి దేవస్థానం చైర్మన్‌గా వీపనగండ్ల వెంకటరమణ, సభ్యులుగా సురేష్, పుష్పావతి, నాగరాజు, రమణయ్య, వివమ్మ, తదితరులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన ధర్మకర్తల మండలి చైర మ్లన్లను కార్యవర్గ సభ్యులను మండల టిడిపి పార్టీ అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు మురళీదర్‌రెడ్డి, బుల్లెట్ రాఘవరెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## టంగుటూరి శీనయ్యను కలిసిన కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు



బనగానపల్లె రూరల్, జూలై 21, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు టంగుటూరి శీనయ్యను కలిసి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్యవైశ్యులకే కాకుండా అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు టంగుటూరి శీనయ్య అందించడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఏ అవసరం వచ్చినా తాము శీనయ్య స్వామి దృష్టికి తీసుకువెళ్లి, ఎన్నో సమస్యలు పరిష్కారం చేసుకోవడం జరిగిందని కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు చెప్పారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సహకారంతో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని టంగుటూరి శీనయ్య చెప్పారు.ఈ కార్యక్రమంలో మండి మర్చంట్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ ప్రసాద్, సెక్రటరీ లింగాల భూషణం, సుబ్రమణ్యం, నందయ్య కిషోర్, సతీష్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# కనిపించని భూములు ఉన్నట్లుగా.. సృష్టి..!





**: తహశీలుదారు పిర్యాదుతో తీగలాగిన సిఐ, యస్ఐలు**

**కోవెలకుంట్ల, జూలై 21,ప్రభాతవార్త**

సమాజములో అక్రమంగా డబ్బులు ఎలా సంపాదించాలనే తపనతో యువకులు తప్పుడు మార్గంలోకి వెల్లుతూ అడంగా పోలీసులకు చేతికి చిక్కుతున్నారు.ఒక కంప్యుట అపరేటర్ తన చేతి వాటముతో లేని భూములకు సర్వే నెంబర్లు సృష్టించి నకిలీ పాస్‌బుక్కులు ఏర్పాటు చేయడమే కాకుండా వాటినని ఏకంగా అన్‌లైన్ కూడా చేయించి రైతులతో ఎకరాకు రూ 30000 వసూలు చేసి అనుమానముతో తహశీలుదారు పిర్యాదుతో సిఐ. యస్ఐలో విచారణ చేపట్టగా మొత్తం వ్యవహారము బయట పడగముతో ముగ్గురు వ్యక్తులు కటకటాల పాలైన సంఘటన సజామల మండలంలో చోటు చేసుకుంది. డియస్‌పి తెలిపాన వివరాలమేరకు సంజామల మండలంలోని రెవెన్యు కార్యాలయంలోకంపుటరు కార్యాలయంలో అపరేట్‌గా బషీరుఅహమ్మద్, ఉపేంద్రులు కలిసి 2108లో లేని భూములను సృష్టించి అలాగే లేని సర్వేనెంబరులు మూడు గ్రామాల్లో సపేరుసోమల, గిద్దలూరు, ముదిగేడు, అర్‌లింగందిన్నె గ్రామాల్లో 6 సర్వేనెంబరుతో 324 మంది ఎకారాలు చూపించారు. ఒక్కోరికి 5 ఎకరాలు ప్రకారముయ 55 మంది కి 324 ఎకరాలకు పాస్ పుస్తకాలు పుట్టించారు. దీనికితో వాటిని అన్‌లైననకూడా చేయించారు. సహజంగా అన్‌లైనఅయిందంటే యంఅర్‌ఓ వద్ద డిజటల్ కీ ఉంటుంది. అ కీ ద్వారా వాటిని అన్‌లైన్ చేశారని అయన చెప్పారు. ఇలా మొత్తం 55 మందిరైతులకు ఒక్కోక్కరికి 5 ఎకరాలు ప్రకారము ఎకరాకు రూ 30000 వసూలు చేసుకుని నకిలీ పాస్‌బుక్కులు ఇచ్చారని డియస్‌పి చెప్పారు. అయితే2023లో తహశీలుదారు మల్లికార్జున రావుఇచ్చిన పిర్యాదు అదారముగా సిఐ, హనుమంత నాయక్,యస్ఐ రమణలు విచారణ చేపట్టి తీగ లాగారని చెప్పారు. విషయం మొత్తం బయట పడిందిన్నారు వీరు సృష్టించి నకిలీ బుక్కులకు 49 మంది రైతులు బ్యాంకులో రూ 80లక్షలు రుణాలు పొందారని చెప్పారు. వీరంతా రుణాలు తిరిగి చెల్లించక పోతు వారిపై కూడా కేసులు నమోదు చేస్తామనిచెప్పారు.ఈ నకిలీ బుక్కుల వ్యవహారములో ప్రదన సూత్రదారులైె సాయిబోయిన ఉపేంద్ర, ఈపూరి వరప్రసాదు,దూదేకుల మహమ్మద్‌రఫీలను అరెస్టు చేశామని చెప్పారు. అలాగే యంఅర్‌ఓ పాత్ర గురించి కూడా విచారణ చేస్తున్నామని చెప్పారు.అలాగేరైతులు రుణాలు తిరిగాఇ చెల్లించాలని చెప్పారు. ముఖ్యంగా దలారుల మాటనమ్మి మోస పోవద్దని అయన సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో.. ఒకరు మృతి..!

**: బైక్ ను ఢీకొన్న.. బస్సు : స్పీడ్ బ్రేకర్లు లేక.. ప్రమాదాలు**

**ప్యాపిలి జూలై21ప్రభాతవార్త:**
ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని చెప్పుతున్న పాలకులు అందుకు అనుగుణంగా రోడ్లను ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందుతున్నారు. రోడ్లు వెడల్పు చేయక పోవడం, రద్దీ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు వేయక పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, పాఠశాల వద్ద తప్పనిసరిగా స్పీడ్ బ్రేకర్లు వేయాల్సి ఉండగా అధికారులు మాత్రం నిర్లక్ష్యం బాటన పయనిస్తూ పట్టించుకోవడం మానేశారు. ప్యాపిలి పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల వద్ద సోమవారం బైక్ ను బస్సు డీ కొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక వ్యక్తి గాయపడినట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు. గుత్తి నుంచి డోన్ కు వెళుతున్న తిశ 39 ట్ర 0893 నెంబర్ గల బస్సు అతి వేగంగా వచ్చి బైక్ ను ఢీకొన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గౌండ అంకాలప్ప గారి ప్రసాద్(35) అనే వ్యక్తి మృతి చెందగా, సుధాకర్ అనే వ్యక్తికి కాళ్లు విరగడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు.





**స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు:**
రోడ్లపై ప్రమాదాల సూచిక లబోర్డులు లేవు.. స్పీడ్ బ్రేకర్లు లేనందువలన ప్రమాదాల గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎక్కడ కూడ స్పీడ్ బ్రేకలు లేనందువల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయకపోతే ఆందోళన చేస్తామని తెలిపారు. రద్దీ ప్రాంతాలలో, పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయడంలో నిర్లక్ష్యంగా ఉంటే ప్రమాదాలు జరగవా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు వేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరారు...

## వైభవంగా యాగంటి శ్రీ .. ఉమామహేశ్వర్లకు పల్లకి మహోత్సవం



**బనగానపల్లె రూరల్, జూలై 21, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి, అమ్మవార్లకు సోమవారం సందర్భముగా ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్స వమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి, నంది మంటపంలో వేంచెపు చేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్స వం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేష్ రెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మోలీశ్వర రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## హత్య కేసు నిందితులు అరెస్ట్

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీయస్పీ



**మంత్రాలయం, జూలై21, ప్రభాతవార్త;**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఈనెల 17వ తేదీన జరిగిన హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఉపేంద్రబాబు తెలిపారు. సోమవారం సా ్థనిక పోలీస్‌స్టేషన్‌లో ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం రాయచూరు తాలూకా మల్కాపురం గ్రామానికి చెందిన బోయ దుల్లయ్య అనే వ్యక్తి ఆర్టీసీ బస్టాండు వద్ద మాధవరం గ్రామానికి చెందిన దుగ్గి రామకృష్ణ అనే వ్యక్తితో గొడవపడిన సంఘటనలో రామకృష్ణ కొట్టిన దెబ్బలకు కింద పడి మృతిచెందాడు. ఈ కేసులో ముద్దాయిని మాధవరం గ్రామం వద్ద ఉన్న సూగూరు క్రాస్ దగ్గర అరెస్టు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే

- గుంటుపల్లి వైకాపా నాయకునికి మాతృవియోగం..

**వెల్దుర్తి, జూలై21, ప్రభాతవార్త**



మండలంలోని గుంటుపల్లి గ్రామ వైకాపా నాయకులు జనార్థన్‌రెడ్డి తల్లి తూర్పు వసుంధర అనారోగ్యంతో కర్నూలులోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి గుంటుపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

## మాతా శిశు సంరక్షణ చర్యల్లపై జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీలు



**వెల్దుర్తి, జూలై21, ప్రభాతవార్త**
మాతా శిశు సంరక్షణపై వైద ్యశాఖ సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం అధికారులు సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి సచివాలయం-1ని ఆకస్మిక తనిఖీ చేశారు.వైద్యశాక సంబంధిత అధికారులతో వారు మాట్లాడి వివరాలు సేకరించారు.జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్.ఉమాదేవి,డిపిఎంయు విజయరాజు వైద్యశాఖ అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం ఒళ్లకోట మెడికల్‌ఆఫీసర్ డాక్టర్.ఎం.వి. భువ నత ేజ,సూపర్‌వైజర్ మోహన్,అన్నమ్మ,ఎంఎల్‌హెచ్‌పి అరుణ,ఏఎన్ఎం వెంకట రంగమ్మ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన.. పారిశుద్ద్యం..!

- ఏ కోడూరు, పార్నపల్లె గ్రామాల్లో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు
- కుంటలను తలపిస్తున్న అంతర్గత రోడ్లు
- సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు అందోళన - పట్టించుకోని అధికారులు



**బండిఆత్మకూరు, జూలై 21, ప్రభాతవార్తః**
గత మూడు రోజులుగా కురుస్తు న్న వర్షాలకు రోడ్లపై వర్షపునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. పట్టించుకోవాల్సిన అధికారులు పల్లెల వైపు కన్నెత్తిచూడడం లేదు. వర్షాకాలం కావడంలో సీజనల్ వా ్యధులైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు అందోళన చెందుతున్నారు. మండలంలోని లింగాపుర, పార్నపల్లె, ఏ కోడూరు, సంతజూటూరు. ఈర్నపాడు, కడమలకాల్వ, రామాపురం గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టక ఎక్కడికక్కడే మరుగు నిలబడి దుర్వాసన వెదజల్లడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం నంద్యాల పట్టణానికి వెళ్లాలంటే ఏ కోడూరు, పార్నపల్లె గ్రామాల్లో ప్రధాన రహదారిపై వర్షపునీరు నిలిచి ప్రయాణం భారంగా మారింది. ఆ మార్గం దా ్వరా వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంతజూటూరు, లింగాపురం గ్రామాల్లో అంతర్గత రోడ్లలో వర్షపునీరు నిలబడడంతో ప్రజలు అడుగుతీసి అడుగు వేయలేపోతున్నారు. ఈగ్రామాల్లో మురుగు కాల్వలు లేకపోవడంతో ఇళ్ళలోని నీరు అక్కడికి వచ్చే నీరు మురికికూపంగా మారి దోమలకు అవాసకేంద్రంగా మారాయి. ఇళ్ళలోని నీటితో పాటు వర్షపునీరు కూడ చేరడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పలుమార్లు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చినా పరిష్కరించలేదని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామాల్లోని పారిశుద్ధ్యసమస్యలపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యపనులు చేపట్టాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..!

**: సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు పంగనామాలు పెట్టిన బాబు**
**: సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటుదాం వైసిపి యువ నేత ప్రదీప్ రెడ్డి**



**పెద్దకడబూరు జూలై21 ప్రభాతవార్త :**
సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్దామని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు చంద్రబాబు పంగనామాలు పెట్టాడని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదామని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో మండల స్థాయి వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలో వివిధ గ్రామాల నుండి వారి సంఖ్యలో వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మోసం వెన్నుపోటు చంద్రబాబు నైజం అని ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నేడు వాటిని అమలు చేయకుండా మోసం చేశాడన్నారు ఏడాది పూర్తయిన నేటికీ ఉచిత బస్సు సౌకర్యం రైతు భరోసా పథకాలు అమలు చేయలేదని తల్లికి వందనం కూడా తూతూ మంత్రంగా అమలు చేశారని విమర్శించారు చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ఎండగడదామని పిలుపునిచ్చారు సూపర్ పాలంలో తొలి అడుగు కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహిస్తున్నారని ఆ కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన కరువైందన్నారు అది సూపర్ పరిపాలనలో తొలి అడుగు కాదని మోసపు అడగని ఎద్దేవా చేశారు చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన అధ్వానంగా తయారైన రోడ్లకు గంపెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు పెద్దకడబూరు నుండి ఆదోనికి వెళ్లే రోడ్డు దారుణంగా తయారైన టిడిపి నాయకులు పట్టించుకోవడంలేదని అదే రోడ్డులో టిడిపి నాయకులు చేపలు పట్టి నిరసన తెలిపారని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఆ రోడ్లపై తిరుగుతున్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పెద్దకడబూరు మండలంలో క్లీన్ స్వీప్ చేయాలన్నారు వైసిపి కార్యకర్తల జోలికి వస్తే తాటతీస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఆర్ పురుషోత్తం రెడ్డి కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రవిచంద్ర రెడ్డి వైసిపి వివిధ అనుబంధ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలు మెచ్చిన నేత చంద్రన్న : వైకుంఠం జ్యోతి

- సీఎం చంద్రబాబునాయుడితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి



**ఆలూరు/హొళగుంద, జూలై21, ప్రభాతవార్త;**
ప్రజలు మెచ్చిన నేత సీఎం చంద్రబాబునాయుడు (చంద్రన్న) అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని బస్టాండులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వైకుంఠం దంపతులకు పార్టీ నాయకులు, కార్యకర్తలతు గజమాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నన క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. రాష్ట్రంలోని గ్రామాల్లో మొదటి యేడాది దాదాపు 11 వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరిచాడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర మాజీ తెలుగు యువత కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ నాయకులు గోవిందుగౌడ్, యువ నాయకుడు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఆదమ్, టీడీపీ నాయకులు నభిరసూల్, దర్గప్ప, ఎర్రిస్వామి, వీరేంద్ర, వైకుంఠం యూత్ నాయకులు వలి, అయ్యప్ప, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లమల్లలో చెంచు యువకుడిపై.. పెద్దపులి దాడి..!

**: వరి పంటకు చూసుకునేందుకు పొలానికి వెళ్లే క్రమంలో పులి దాడి**
**: భయాందోళనకు గురవుతున్న నల్లమల్ల చెంచు గిరిజన గుడాల ప్రజలు**
**: పులి దాడిలో ప్రాణాలతో బయటపడ్డ చెంచు గిరిజనుడు**



**ఆత్మకూరు జూలై 21 ప్రభాతవార్త**
నల్లమల అడవి ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్ లో కొత్తపల్లి మండలం సదరం పెంట చెంచు గుడానికి చెందిన పులిచెర్ల అంకన్న అనే యువకుడిపై సోమవారం పెద్దపులి దాడి చేసి తీవ్ర రక్తగాయాల పాలు అయ్యారు వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూర్ రేంజ్ పరిధిలోని చదరం పెంట చెంచుగూడెం లో పులిచెర్ల అంకన్న తన పొలంలో సాగుచేసిన వరి పంటను చూసుకునేందుకు పొలం వైపు వెళ్లడంతో పొదల్లో దాక్కొని ఉన్న పెద్దపులి ఒక్క సారిగా అంకన్న పై గాండ్రింపులపై దాడి చేసింది పెద్ద పులిని వదిలించుకొని బయట పడిన అంకన్నకు కాళ్లకు చేతులకు తీవ్రమైన గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే పులిచెర్ల అంకన్నను ద్విచక్ర వాహనంపై ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించారు అటవీకి సమీపంలోని చెంచు గిరిజనులు పెద్దపులి దాడి చేయడంతో గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు అదృష్టం వరించడంతో ప్రాణాపాయాలు పోయే పరిస్థితుల్లో కూడా తన ప్రాణాలను కాపాడుకొని పెద్దపులికి ఎలాంటి హాని జరగకుండా అంకన్న తన ప్రాణాలను కాపాడుకోవడంతో చెంచు గిరిజన గుడాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఏది ఏమైనప్పటికీ పెద్ద పులుల అభయారణ్యంలో గిరిజనులు జాగ్రత్తతో ఆదమరిస్తే తమ ప్రాణాలకే పెనుముప్పుగా మారుతుందని పలువురు ప్రజలు పోతున్నారు

## రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించండి

- టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి
- సహకార సంఘాల చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారోత్స వంలో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి



**కౌతాళం, జూలై21, ప్రభాతవార్త;**
సహకార సంఘాలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు, సభ్యులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం కౌతాళం మండల నూతన సొసైటీ చైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారోత్స వంలో టీడీపీ ఇన్‌చార్జి పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశరు. బదినేహాల్ గ్రామ సొసైటీ చైర్మన్‌గా వాల్మీకి బోయ మారెప్ప, కౌతాళళ సొసైటీ చైర్మన్‌గా అల్లూరి వెంకటపతిరాజు, సభ్యులుగా జుమ్మలదిన్నె కురువ వీరేష్, రెండో మెంబర్‌గా కామవరం ముల్లా నబిసాబ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. మీకు ఇచ్చిన పదవులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చూడి ఉలిగయ్య కుమారులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, మాలపల్లి లక్ష్మన్న, టీబీసీ చైర్మన్ టిప్పుసుల్తాన్, వల్లూరు అడివప్పగౌడ్, మాజీ ఎంపీటీసీ సొదరి బసవరాజ్, సత్యనారాయణరాజ్, జనసేన నాయకులు రామంజి, బీజేపీ నాయకులు హనుమంతు, నబి, అగ్రికల్చర్ ఈవో శేషాద్రినాయుడు, సొసైటీ బ్యాంకు అధికారులు వెంకటేష్, బసవరాజు, జాఫర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హృద్రోగులకు అండగా ప్రభుత్వం

- సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



**ఆలూరు, జూలై21, ప్రభాతవార్త;**
హృద్రోగులకు అండగా ప్రభుత్వం అండగా ఉందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5,13,904 చెక్కులను సోమవారం సా ్థనిక కార్యాలయంలో బాధితులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఆరు మంది బాధితులకు అందించినట్లు చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు-ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి, జూలై21, ప్రభాతవార్త**
ఎరువులు,ఫెస్టిసైడ్స్ మందులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మకాలు జరిపితే ఆ దుకాణ యజమానులపై చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం పట్టణంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్,శ్రీసాయిరంగ భరత్,ధరణి,రేణుకా ఎల్లమ్మఆగ్రోస్,ధనలక్ష్మీ,రేణుకామాత ఆగ్రో ఏజెన్సీన్ ఎరువుల దుకాణాలలో స్టాకు రిజిష్టర్‌కు,ఈ పాస్ మిషన్ భౌతిక నిల్వల స్వల్ప వ్యత్యాసం ఉండడంతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణంలో 142 బస్తాల కాంప్లెక్స్ ఎరువులను తగిన పత్రాలు చూపే వరకు తాత్కాలికంగా క్రయ విక్రయాలు నిపుదల చేస్తూ ఏఓ ఆదేశాలు జారీ చేశారు.డీలర్లు రోజు వారి సా ్టకు బోర్టులు,సా ్టకు రిజిష్టర్లు విధిగా నిర్వహించాలన్నారు.ఎరువలను తప్పనిసరిగా ఈ పాస్ మిషన్‌ల ద్వార విక్రయాలు జరపాలన్నారు.అనుమతులు లేని ఎరువులు రైతులకు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

